# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 10 సంచిక : 1 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 6 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME 10 ISSUE :1 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 6 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







## ఉద్యోగులకు గుడ్‌న్యూస్..
## పీఆర్సీకి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్

- ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు సమావేశం
- పలు కీలక డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం
- 12వ పీఆర్సీ ఏర్పాటుకు, రెండు డీఏల విడుదలకు అంగీకారం
- సరెండర్ లీవులు, అదనపు పెన్షన్ క్వాంటంపై కీలక నిర్ణయాలు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2880 కోట్ల అదనపు భారం

- మిగతా 2లో



## మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం

- స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్న గుడివాడ అమర్నాథ్
- ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా
- ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని విమర్శ

పెన్ పవర్ డెస్క్:త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికలు నిర్వహించినప్పుడు చంద్రబాబు భయపడి పారిపోయారని ఎద్దేవా చేసిన ఆయన, ప్రజాస్వామ్యంలో గెలుపోటములను ప్రజల తీర్పు ద్వారానే తేల్చుకోవాల్సి

- మిగతా 2లో



## 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని, అందుకోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2029లోగా మరో మూడు మెగా డీఎస్సీలు నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకుని విజయవాడలో శనివారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారని, ఇచ్చిన మాటకు కట్టుబడి 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని తెలిపారు. "సీబీఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సీబీఎన్" అని అభివర్ణించిన లోకేశ్, చంద్రబాబు నాయకత్వంలో గతంలో 14 డీఎస్సీల ద్వారా సుమారు రెండు లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. పని చేసేవాళ్లకే రాళ్ల

- మిగతా 2లో

## టీచర్ స్థానాన్ని మరో టీచర్ తోనే
# భర్తీ చేయగలం

- ఉపాధ్యాయ దినోత్సవం
- విజయవాడలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు
- సీఎంగా మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేశానని వెల్లడి
- టెక్నాలజీ పెరిగినా గురువు స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని స్పష్టం
- చిన్నప్పుడు టీచర్ చేతిలో దెబ్బలు తిన్న విషయాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- తల్లిదండ్రుల తర్వాత విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేది గురువేనని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయ నియామకాలు అత్యంత కీలకమని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏళ్ల తరబడి సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు న్యాయం చేసేందుకు, న్యాయపరమైన చిక్కులను అధిగమించి మెగా డీఎస్సీని నిర్వహించి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.

ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, భక్తవత్సలం అనే గురువు చేతిలో తాను దెబ్బలు తిన్నానని చెప్పారు. అయితే, గురువుల వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు. భారతీయ సంస్కృతిలో "మాతృదేవో భవ, పితృదేవో భవ" తర్వాత "ఆచార్య దేవో భవ" అని గురువుకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలోనే గడుపుతారని, వారిలో దాగి ఉన్న శాస్త్రవేత్తలను, క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఒక ఉపాధ్యాయుడి స్థానాన్ని మరో ఉపాధ్యాయుడు మాత్రమే భర్తీ చేయగలరని చంద్రబాబు అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని పాఠాలే కాకుండా, బయటి ప్రపంచం గురించి కూడా

- మిగతా 2లో

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డులో గొల్లపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు జిల్లా ప్రథమ స్థానం




**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డులో గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. శనివారం కాకినాడ జేఎన్‌టీయూకేలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ హరింధ్ర ప్రసాద్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ చేతుల మీదుగా పాఠశాల ప్రతినిధులు అవార్డును అందుకున్నారు. 2025–26 విద్యా సంవత్సరంలో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా, 16 మంది రాష్ట్ర స్థాయిలో మెరిట్ పతకాలు సాధించారు. మరో 55 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడంతో మొత్తం 320 పాయింట్లతో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్నట్లు హెచ్ఎం ఎస్ఎస్‌బీ సుశీలామణి తెలిపారు. ఈ అవార్డుకు గొల్లపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల వరుసగా ఐదుసార్లు ఎంపికైన ఏకైక పాఠశాలగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. ఈ విజయానికి ప్రధాన కారకులు క్రీడాకారులేనని,వారి ప్రతిభను తీర్చిదిద్దిన పీడీలు జి. సునీల్‌కుమార్, వి. ఇమ్మానేయల్ రాజ్‌లను అభినందించారు. పాఠశాల విజయంపై గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో జె. రాంబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముద్రే శివశంకర్, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, తాడి రామారెడ్డి, చుండ్రు వీర్రాజు చౌదరి, తోట కృష్ణ, సాక్షి వాసురెడ్డి, పలివెల రాజు, నక్క శ్రీను, కోకా హరి తదితర గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి క్రీడాకారులు, పీడీలను అభినందించారు.

# ప్రజా ఫిర్యాదులను అత్యంత పగడ్బందీగా పరిష్కరించాలి..







- పెద్దాపురంలలో నిర్వహించిన ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమాని 52 అర్జీలు..
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**పెద్దాపురం.. పెన్ పవర్.. సెప్టెంబర్.5.**ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద అందిన అర్జీలను అత్యంత పగడ్బందీగా, ప్రత్యేక దృష్టితో పరిష్కారంచాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దాపురం నియోజకవర్గం స్థాయిలో పెద్దాపురం మండలం ఎంపీడీవో నిర్వహించిన 'ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. ట్రైనీ కలెక్టర్ ప్రియ ఇతర అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత భారత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి నెలా ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు సార్లు శుక్రవారం ఆ నియోజకవర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం కింద అందిన అర్జీల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అత్యంత పకడ్బందీగా పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలను నమోదు అయిన అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 52 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా ప్రధానంగా భూవివాదాలు, రీసర్వేలో గతంలో జరిగిన సమస్యలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు, తాగు నీరు, వ్యవసాయం అంశాలపై వచ్చాయన్నారు. వీటిని అన్నిటిపై అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ప్రజలు సంతృప్తి చెందేలా వారి సమస్యను పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ రాజా సూరిబాబు రాజా, పెద్దాపురం ఎంపీడీవో కెవీ. సూర్యనారాయణ, తహసీల్దార్ పి. శ్రీనివాసు, నియోజకవర్గంలోని ఇతర మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డివిజన్,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురువే జ్ఞానానికి మార్గదర్శం ఘనంగా గురుపూజోత్సవం...




**శంఖవరం పెన్ పవర్ సెప్టెంబర్ 05:–** విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గౌరవించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని శంఖవరం అంబేద్కర్ కాలనీ జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.
కాకినాడ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శంఖవరం అంబేద్కర్ నగర్ కాలనీ పాఠశాలలో పనిచేస్తున్న కుర్ర బాల భాస్కరరావును జై భీమ్ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. పూలదండలు వేసి, దుశ్శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా జై భీమ్ యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అన్నారు. కుర్ర బాల భాస్కరరావు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం శంఖవరం ప్రాంతానికి, అంబేద్కర్ కాలనీకి గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు గునపర్తి అపురూప్, పులి రవి బాబు మాస్టర్,బత్తిన తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయినిగా అనురాధ




**సామర్లకోట... పెన్ పవర్.. సెప్టెంబర్.5..**సామర్లకోట మండలం వేట్లపాలెం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్న పి అనురాధకు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయినీ అవార్డు లభించింది. ఈ మేరకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ జిల్లా విద్యాశాఖ అధికారిపి రమేష్ ఎమ్మెల్సీ కర్రి చేతులు మీదుగా అనురాధ కు ఉత్తమ ప్రధానోపాధ్యాయిని గా అవార్డు అందుకున్నారు. కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో టీచర్స్ డే సెలబ్రేషన్ లో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు బహుకరించారు సామర్లకోట మండలం వేట్లపాలెం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అనురాధ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1996 లో డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొంది పి ఈ టి మరియు పిడి గా పలుచోట్ల పనిచేశారుఅనంతరం 2013లో పదోన్నతుపై వికేరాయపురం హెడ్మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించారు ఆ సమయంలో నాడు నేడు లో భాగంగా హైస్కూల్ను అభివృద్ధి చేశారు అదేవిధంగా పదవ తరగతిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే విధంగా కృషి చేసి ట్రిబుల్ ఐటీ లో ఎక్కువ సీట్లు వచ్చేలా కృషి చేశారు అనంతరం 2021లో వేట్లపాలెం జిల్లా పరిషత్ కొండపల్లి గంగన్న మెమోరియల్ హై స్కూల్ నందు హెడ్మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించి రెండో విడత నాడు నేడు పనులు నిర్వహించి వేట్లపాలెం హై స్కూల్ ను అభివృద్ధి చేశారు అదేవిధంగా వేట్లపాలెం హైస్కూల్లో అత్యధిక విద్యార్థుల సంఖ్య ఉండేవిధంగా కృషి చేయడంతో పాటుగా పదవ తరగతిలో మండల స్థాయిలో పలుసార్లు విద్యార్థులు పదో తరగతిలో ఫలితాలు సాధించడం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించడంలో తన వంతు కృషి చేశారు మరియు అధిక శాతం అత్యధిక మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక అయ్యేవిధంగా కృషి చేశారు పదో తరగతి మిగతా తరగతులలో అత్యధిక మార్కులు సాధించే సాధించిన విద్యార్థులకు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు సహకారంతో క్యాష్ అవార్డులు అందజేశారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన అనురరాధ ను మండల విద్యాశాఖ అధికారి ఎన్ లక్ష్మీ తులసి పి పుల్లయ్య వేట్లపాలెం గ్రామ టిడిపి నాయకులు గుమ్మల్ల రామకృష్ణ గోలి శ్రీరామ్ చిన్ని,విద్య కమిటీ చైర్మన్ నాగ శివ వేట్లపాలెంహైస్కూల్ వేట్లపాలెం కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో పిఠాపుర రాజా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులకు ఘన సత్కారం





**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు––2026కు పిఠాపుర రాజా ప్రభుత్వ కళాశాల, కాకినాడకు చెందిన ఇద్దరు అధ్యాపకులు ఎంపికై పురస్కారాలు అందుకున్నారు. ఆంగ్ల శాఖ అధ్యాపకులు డా. కె. రాజమాణిక్యం, కామర్స్ శాఖ అధ్యాపకురాలు డా. బి. ప్రతిమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శనివారం అవార్డులు స్వీకరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు బోధనా రంగంలో విశిష్ట సేవలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేసిన కృషి, అంకితభావం, బోధనలో ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వీరిని పురస్కారాలకు ఎంపిక చేసింది. ఒకే కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకోవడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డా. ఎం.వి.కె. మెహర్ అన్నారు. వారి సేవలు ఇతర అధ్యాపకులకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వి. సంజీవ కుమార్ మాట్లాడుతూ ఈ పురస్కారాలు వారి విద్యా సేవలకు లభించిన సముచిత గుర్తింపని, కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేశాయని అన్నారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డా. కె. రాజమాణిక్యం, డా.బి.ప్రతిమలను ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.







–గురు పూజోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాడు సిఐ, బి సూర్యఅప్పారావు విద్యార్థులకు పిలుపు.

**కిర్లంపూడి, పెన్ పవర్, సెప్టెంబర్, 05:** విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహించాలని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. కిర్లంపూడి మండలం జగపతినగరంలోని ఎస్.వి.ఎస్ డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్, బావిశెట్టి శ్వేతవెంకటరమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి సూర్య అప్పారావు, ఆర్.సి.ఎం చర్చి ఫాదర్, మోహన ప్రసాద్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య అప్పారావు మాట్లాడుతూ గురువుల గొప్పతనాన్ని గురించి వివరించడమే కాకుండా, గురువులను గౌరవించిన వారు ఉన్నత స్థానానికి వెళ్తారని అన్నారు. తాము కూడా ఈ స్థితిలో ఉన్నామంటే గురువులే కారణమన్నారు. సమాజంలో మన హీరోలు తమ తల్లిదండ్రులను మాత్రమేనని సినిమా హీరోలు ఎంత మాత్రం కాదని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. మీ తల్లిదండ్రులను గౌరవిస్తే భవిష్యత్తులో మీ పిల్లలు మిమ్మల్ని గౌరవిస్తారని అన్నారు. ఆర్.సి.యం చర్చి ఫాదర్, మోహన ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావును కళాశాల సిబ్బంది విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయులను కళాశాల కరస్పాండెంట్ ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కాలపురెడ్డి నాగ సతీష్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్నీడి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మనీషా, పాఠశాల ఏ ఓ,నరాలశెట్టి సూర్య, పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పసుపులేటి శ్రీను మాస్టర్ కి ఘన సన్మానం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా ల్యాండ్ నిర్వహించే గురుపూజోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల ఆవరణలో గల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పసుపులేటి శ్రీనివాస్ మాస్టర్ దుస్సాలువ కప్పి పూలమాలలు వేసే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ అనసూరి నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఊర రాజబాబు, సెక్రటరీ గొల్లపూడి గణేష్, అలమండ దుర్గాప్రసాద్, సెక్రటరీ టి రాము, రౌతు సహదేవుడు, ఊర శ్రీను , పెచ్చేటికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు బుధవారాలు కేశవ స్వామిని దర్శిస్తే కోరికలు తీరుతాయన్న భక్తుల నమ్మకం






**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 5:**కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో కొలువై యున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని నలుమూలల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఐదు బుధవారాలు జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం ఉంది. ఈ నమ్మకంతో భక్తులు బుధవారాల్లో ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి, అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. శనివారం స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ సన్నిధిలో అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించిన అనంతరం స్వామివారికి విరాళాలు సమర్పించారు. ఈ సందర్భంగా
రాజమహేంద్రవరానికి చెందిన పొనుగుపాటి సాయితేజ--శ్రీవిద్య దంపతులు రూ. 10,116 విరాళాన్ని ఆలయానికి అందజేశారు. విరాళం సమర్పించిన దంపతులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద ఆర్చకులు వెంకట అవధాని వేద ఆశీర్వచనం అందించగా
ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు దంపతులను సత్కరించి స్వామివారి చిత్రపటం, ఆలయ చరిత్రకు సంబంధించిన పుస్తకం, శేషవస్త్రాలను అందజేశారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్



**పెద్దాపురం రూరల్.. పెన్ పవర్. సెప్టెంబర్. 5.** .శనివారం పెద్దాపురం మండలం దివిలి గ్రామం సీఎం సహాయ నిధిని చెక్కును బాదితులు ఇంటికి తీసుకువెళ్లి రంగనాగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం అందజేసే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తెం కోటి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాడపల్లి శ్రీనివాసుని భక్తులకు మరింత మెరుగైన సేవలు





**✸ రూ.7 కోట్లతో రావులపాలెం--వాడపల్లి ఏటిగట్టు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన**

**రావులపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 5:**కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం చీఎ-216 గౌతమీ నది ఏటిగట్టు నుంచి వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఏటిగట్టు రహదారి పనులకు శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.
ఈ రహదారి నిర్మాణానికి సాక్షి నిధుల నుంచి రూ. 6 కోట్లు, రుడా నుంచి రూ. 1 కోటి చొప్పున మొత్తం రూ. 7 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రహదారి నిర్మాణంతో వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక ప్రజలు, రైతులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఏటిగట్టు ప్రాంతాన్ని, రహదారి నిర్మాణం చేపట్టనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులను రహదారి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోపు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
రూ. 7 కోట్లతో చేపడుతున్న ఈ రహదారి నిర్మాణం పూర్తయితే వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.



## పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రంలో శృంగార వల్లభ స్వామి దర్శనాలకు శనివారం భక్తులు పోటెత్తారు.



**పెద్దాపురం రూరల్... పెన్ పవర్. సెప్టెంబర్. 5.**ఈవో వడ్డీ శ్రీనివాసరావు, చైర్మన్ మొయిళ్ళ సంధ్యా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, రవి ఆచార్యులు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దూర ప్రాంతాలనుంచి సైతం వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనాలకు వచ్చిన భక్తుల ద్వారా శనివారం ఒక లక్ష 99 వేల 174 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు.

## పెద్దాపురం టౌన్ లోలిస్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలి



**పెద్దాపురం.. పెన్ పవర్.. సెప్టెంబర్. 5**స్పీడు నియంత్రలేని లారీలు కారులు బైకులు, హైవేలో వెళుతున్నట్టు వెళ్తున్న వాహనాలు, ఈ రహదారి మార్గాన హాస్టల్స్ నుంచి విద్యార్థిని విద్యార్థులు స్కూళ్లకు వెళతారు పెద్దాపురం పట్టణంలో ఆ. ×. జ ఆఫీస్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు పల్లంగా ఉండడంతో లారీలు కారులు బైకులు ఇతర ఇతర వాహనాలు అధిక స్పీడుతో హైవేలో వెళు తున్నట్లు వెళ్తున్నారు ఈ సమీపంలోనే ఆ ×. జ ఆఫీస్ దగ్గర చిన్న పిల్లల పార్కు, అది దాటగా ఆర్డిఓ ఆఫీసు , చర్చ్ సాయిబాబా గుడి ఎమ్మార్వో ఆఫీసు కోర్టుల సముదాయం లూథరన్ హై స్కూల్ వివిధ శాఖల ఆఫీసులు కలవు ఈ రోడ్డు పెద్దాపురం నుంచి కాకినాడకు ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డు నిత్యం భారీ వాహనాలతో రద్దీగా ఉంటుంది అస్తమాను ప్రభుత్వ ఆఫీసులకు పనులపై ప్రజలు వెళుతుంటారు ఈ రూట్లలో వాహనాలకు స్పీడ్ బ్రేకర్లు లేక స్పీడు నియంత్రణ లేదు ఎవరి ఇష్టానుసారంగా వారు వాహనాలు నడుపుతున్నారు, స్పీడ్ లిమిట్కి అడ్డుకట్ట వేయాలంటే హెవీ స్పీడ్ బ్రేకర్లు వెయ్యవలసి ఉంది
లూథర హై స్కూల్ సమీపంలో హాస్టల్లు కలవు ప్రతిరోజు విద్యార్థులు రోడ్డు దాటాలంటే నిత్యం అవస్థలు పడుతున్నారు గతంలో ఆల్రెడీ స్పీడ్ బ్రేకర్లు ఉండేవి క్రమేణ రోడ్డు వేయడంతో తీసేశారు తిరిగి స్పీడ్ బ్రేకర్ల పునరుద్ధించి వాహనాలు యాక్సిడెంట్లు కాకంగా యాక్సిడెంట్లు కారణంగా మృత్యువాత పడకుండా ప్రభుత్వ అధికారులు ముందస్తు చర్యగా స్పీడ్ బ్రేకర్లు వేసేందుకు ఆ శాఖ అధికారులకు ఆదేశించవలసిందిగా కోరుకుంటున్నాం



**సామర్లకోట.. పెన్ పవర్.. సెప్టెంబర్. 5.**ఘనంగాలిగురుపూజోత్సవం పురస్కరించుకుని సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హై స్కూల్ లో 2000-2001 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలకు కంప్యూటర్ ను అందచేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు వజ్జుల సమక్షంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి కి అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యుయురాలు శ్రీదేవి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కు ఘన సన్మానం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లాలో ప్రతి సంవత్సరం నిర్వహించే గురుపూజోత్సవ కార్యక్రమం కాకినాడ జేఎన్టీయూలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కాబడిన తూమురౌతు శ్రీనివాసరావు మాస్టారు ను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జిల్లా విద్యాశాఖ అధికారులు పీ రమేష్, డివైఈవో సత్యనారాయణ, శర్మ సమక్షంలో ఘనంగా సన్మానించారు. చిన్న వయసులోనే జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం పొందిన సందర్భంగా తూమురౌతు శ్రీనివాసరావు మాస్టారు ను ఏలేశ్వరం పట్టణ ప్రముఖులు అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవిందు, సైన్స్ అండ్ ఇంజనీర్ అకాడమీ కరస్పాండెంట్ శిడగం మాధవ, మూది నారాయణస్వామి, బొది రెడ్డి గోపాలకృష్ణ, పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యులు అనసూరి నాగేశ్వరరావు, టి వి వి సత్యనారాయణ తదితరులు అభినందించారు.

# భక్తులకు మరింత సౌకర్యంగా అన్నప్రసాద వితరణ





✹ వకుళామాత అన్నదాన భవనంలో అన్నదానం ప్రారంభం

**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 5:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ శ్రీనివాసం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వకుళామాత అన్నదాన భవనంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ నాణ్యమైన అన్నప్రసాదాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ నూతన భవనంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వయంగా భక్తులకు భోజనాలు వడ్డించారు. భక్తులకు సేవ చేయడం ద్వారా కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. నూతన అన్నదాన భవనంలో ఏర్పాటు చేసిన వసతులను వినియోగించుకుంటూ భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ నిరంతరాయంగా కొనసాగించడం ద్వారా ఆలయంలో భక్తి, సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభించనుంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా ఆలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన.......

### ఏలేశ్వరం మండలంలో ఉపాధ్యాయులు వీరే.




**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన ఏలేశ్వరం మండలానికి చెందిన ఉపాధ్యాయులను కాకినాడ జేఎన్టీయూలో శనివారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రతి ఏటా సన్మానించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో కాకినాడ జేఎన్టీయూ యూనివర్సిటీలో

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం మండలానికి సంబంధించి జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో ఎస్ ఏ (లెక్కలు) గా పనిచేస్తున్న ఎస్. గణపతి రావు , జడ్పీహెచ్ఎస్ యర్రవరం జి హెచ్ ఎం (ఎఫ్ ఏ సి) గా పనిచేస్తున్న ఎన్ కన్న బాబు, గవర్నమెంట్ హై స్కూల్ ఎస్ ఎ (బి ఎస్) గా పనిచేస్తున్న ఎం. లోవ ప్రసాద్ , జడ్.పి.హెచ్.ఎస్ జే అన్నవరం ఎస్ ఏ(ఇంగ్లీష్) గా పనిచేస్తున్న డి.రామకృష్ణ , ఎంపీపీ ఎస్, సాయి నగర్ ఏలేశ్వరం లో ఎస్ జి టి గా పనిచేస్తున్న జి జయ శ్రీ , జడ్పీహెచ్ఎస్. సి రాయవరం లో ఎస్ జి టి గా పనిచేస్తున్న టి శ్రీనివాస్ రావులు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు చేతులు మీదుగా ఘన సన్మానాన్ని అందుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు.













## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రేపు జాబ్ మేళా




**పిఠాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 5:**పిఠాపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (ాడాా) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సంబంధిత శాఖల సమన్వయంతో రేపు (06-09-2026) జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ాడాా ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు.
పిఠాపురంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9.00 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. వివిధ ప్రైవేట్ సంస్థల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
పిఠాపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కోరారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు, రెజ్యూమ్ మరియు అవసరమైన ఇతర పత్రాలతో జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు.
అర్హత కలిగిన యువత ముందుగానే ఉద్యోగ అవకాశాలు, అర్హతలు తదితర వివరాలను తెలుసుకుని జాబ్ మేళాలో పాల్గొనాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచించారు.
మరిన్ని వివరాల కోసం:
8500885866, 9440756250
జాబ్ మేళా మరియు ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన పూర్తి వివరాలను naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

## ఇందిరానగర్‌లో ప్రజా సమస్యలపై కమిషనర్ పర్యటన



**పిఠాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 5**: పిఠాపురం పురపాలక సంఘం పరిధిలోని 4వ సచివాలయం ఇందిరానగర్‌లో గౌరవ మున్సిపల్ కమిషనర్ ఎస్.టి.వి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు ప్రజా సమస్యలపై పర్యటన నిర్వహించారు.
ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలను స్వయంగా కలిసి తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.
శానిటేషన్, వీధి దీపాలు, తాగునీటికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిశీలించి, 24 గంటల్లోగా పరిష్కరించాలని కమిషనర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సిబ్బంది తక్షణమే స్పందించి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. ప్రభాకర్, టాప్‌ఇన్‌స్పెక్టర్ జి. జనార్ధన్ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

✹ ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం.
✹ విద్యాలయం అధినేత దాసం శేషారావు.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, సెప్టెంబర్, 05:**ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి,గురువుల పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు పాల్గొని మాట్లాడుతూ.. "ఆచార్య దేవోభవ" అనే మాటకు అనుగుణంగా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో బాధ్యతాయుతమైనదని పేర్కొన్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య వంటిదని,ఒక ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితానికి మొత్తానికి వెలుగునిచ్చే మార్గదర్శి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ ప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ దాసం వరలక్ష్మి హాజరయ్యారు. ఏఓ నాగేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి సత్యనారాయణ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి రాణి,ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జి నాగజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి,ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. చంద్రిక,పావని,ఐశ్వర్యలు చక్కటి వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఈవెంట్ ఇన్‌చార్జి జె వి స్వామి వందన సమర్పణ చేయగా,జాతీయ గీతంతో వేడుకలు ముగిశాయి.

## అధ్యాపకులు ఆధునిక కల్పవృక్షాలు




**కాకినాడ, పెన్ పవర్ ,సెప్టెంబర్ 5**: అధ్యాపకులు విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసే ఆధునిక కల్పవృక్షాలని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు అన్నారు. స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ నాయుడు తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, నైతికతలను బోధిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అధ్యాపకులకు మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. గురువుల సేవలను స్మరించుకుంటూ వారి పట్ల గౌరవాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. అనంతరం ఉత్తమ అధ్యాపకులకు పురస్కారాలను అందజేశారు. డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలు,సామాజిక బాధ్యతలను విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయులు మరింత కీలక పాత్ర పోషించాలని ఎన్ఎస్ఎస్ అధికారి తేజేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సభ్యులు సూర్యారావు, నమశ్శివాయ, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. అశ్విని, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం ఉత్తమ ఉపాధ్యాయ లకు సత్కారం



**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 5:**మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో డివైఈఓ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు,
మండల విద్యాశాఖకారి ఎం. ప్రకాశరావు, ఎం.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటిసి బూడిద వరలక్ష్మి, మండలంలో ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలు లలిత్ రాణి, అంబాజీపేట,
పినిపే సత్యనారాయణ, రెడ్డి వెంకటేశ్వరరావు, తొండవరం
మండల స్థాయి ఉత్తను ఉపాధ్యాయ గృహీతలు: మస్తాని,ముక్కామల, రాణి కనకదుర్గ, పెచ్చెట్టివారిపాలెం. వి. కమలకుమారి, పోతాయిలంక, వి. నాగవేణి, ఇసుకపూడి, జి. చంద్రశేఖర్, గుంటమామిడిదొడ్డి, కె. రత్న కుమారి, ఇసుకపూడి లు సన్మాన గ్రహీతలకు మండల స్థాయిలో సాలువా మెమెతో, మెమెంటోలు విద్యా శాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్టీయు కె. సుబ్బారావు, యుటిఎఫ్ ఎం. సూర్యనారాయణ ఉపాధ్యాయులు, పార్టీ లైమ్ ఉపాధ్యాయులు, సిఆర్పీలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఐ

## కలెక్టర్ గారు.. మాకు న్యాయం చేయండి సారూ.

- 40 ఏళ్లకు పైగా సాగు చేస్తున్న భూములు ప్రభుత్వ భూములుగా నమోదు చేయడం ఎంతవరకు న్యాయం.
- పెద్దిపాలెం గ్రామానికి చెందిన 36 మంది దళిత రైతుల ఆవేదన.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, సెప్టెంబర్, 05**:కలెక్టర్ గారు.. మాకు న్యాయం చేయండి సారూ.. 40 ఏళ్లకు పైగా ఈ భూములనే నమ్ముకుని బతుకుతున్నాం.ఇప్పుడు మా భూములను ప్రభుత్వ భూములుగా నమోదు చేస్తే మా పరిస్థితి ఏమిటి?" అంటూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన 36 మంది దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సమగ్ర రీ-సర్వేలో తమ భూములను ప్రభుత్వ భూమిగా నమోదు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు పలివెల మాణిక్యం,ఉండ్రాసపు సత్యనారాయణ,పీతల నాగు మాట్లాడుతూ..తమ తాతల కాలం నుంచే ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు.సుమారు 40 ఏళ్ల క్రితమే సర్వే నెంబర్ 233/37 లో 36 మంది రైతుల పేరిట పాసుపుస్తకాలు కూడా వచ్చాయని పేర్కొన్నారు.ఇప్పుడు తమ భూములను ప్రభుత్వ భూములుగా నమోదు చేయడం వల్ల జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ సమస్యపై పలుమార్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని వాపోయారు.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడమే తప్ప సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రైతు భరోసా తదితర ప్రభుత్వ పథకాలు అందేవని,ప్రస్తుతం అవి కూడా నిలిచిపోయాయని తెలిపారు.తమ భూములను వెంటనే ప్రభుత్వ భూముల జాబితా నుంచి తొలగించి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు."ఈ భూములే మా జీవనాధారం.. న్యాయం జరగకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించడానికైనా సిద్ధంగా ఉన్నాం" అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని 36 మంది దళిత రైతులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోచపల్లి రాంబాబు,పెద్దాడ శ్రీను,సోమల సూరిబాబు, చాపల సత్యవతి,నందికళ్ళ మేరీ తదితర రైతులు పాల్గొన్నారు.

# గురు పూజోత్సవం సత్కారం



**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 5 :** మండల పరిధి పుల్లేటికుర్రు శ్రీ శేషశయన సాయి విద్యా సంస్థను స్థాపించి గత 40 సంవత్సరములుగా విద్యా వ్యాప్తికి కృషి చేయుచున్న అయ్యగారి వెంకట రామయ్య ను గురుపూజోత్సవం పురస్కరించుకొని పాఠశాల యందు బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి, కోనసీమ రెడ్ క్రాస్ సంస్థ జీవిత సభ్యులు బెహరా వీర హనుమంతరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేషశయన సాయి స్కూల్లో విద్యాభ్యాసము చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని హనుమంతరావు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు
కూచిమంచి వెంకట్రామ శశిధర్, సంజీవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అఖిల్ విద్యా సంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

- విద్యార్థి జీవితానికి దిశా నిర్దేశం చేసే మార్గదర్శి గురువు.
- విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్.




**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, సెప్టెంబర్, 05:** విద్యార్థి జీవితానికి దిశా నిర్దేశం చేసే మార్గదర్శి గురువు అని అటువంటి గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అఖిల్ విద్యా సంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ అన్నారు.ప్రత్తిపాడు
అఖిల్ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.భారత మాజీ రాష్ట్రపతి,ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి,పుష్పగుచ్ఛాలు,బహుమతులు అందజేశారు.గురువుల పట్ల గౌరవం,కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు.విద్యార్థులతో గురువులను గౌరవిస్తూ,క్రమశిక్షణతో నడుచుకుంటూ,ఉపాధ్యాయుల బోధనలను ఆచరిస్తూ మంచి పౌరులుగా ఎదుగుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు.గురువు కేవలం పాఠాలు బోధించేవారు మాత్రమే కాదని,విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి అని పేర్కొన్నారు.గురువుకు ఇచ్చే నిజమైన గౌరవం పూలమాలలు వేయడం కాదని,గురువు చెప్పిన మంచి మాటలను జీవితంలో ఆచరించడమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇనకోటి సునీత, కాలేజ్ ప్రిన్సిపాల్ ఆదినారాయణ,స్కూల్ ప్రిన్సిపాల్స్ కొప్పుల సత్యనారాయణ, లత, ఉపాధ్యాయులు నాగశ్రీ, వరలక్ష్మీ, రాజు, హారతి, పావని, హారతి, చిన్నా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం ఉపాధ్యాయుడు ఎం. జయప్రకాశ్ రెడ్డికి అరుదైన గుర్తింపు



**కాజులూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** దివ్యాంగ చిన్నారుల విద్య, క్రీడలు, సమగ్ర అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న కాజులూరు మండలానికి చెందిన ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎం. జయప్రకాశ్ రెడ్డికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు లభించింది. కాజులూరు ఎం.పీ.పీ. మోడల్ ప్రైమరీ స్కూల్‌లో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో ప్రత్యేక ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న ఆయనకు దివ్యాంగ చిన్నారుల కోసం చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది.ప్రత్యేక విద్యతో పాటు దివ్యాంగ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ జయప్రకాశ్ రెడ్డి అందిస్తున్న సేవలు ప్రశంసలు అందుకుంటున్నాయి.2025--26
సంవత్సరంలో నిర్వహించిన స్పెషల్ ఒలింపిక్స్ భారత్ పోటీల్లో కాజులూరు మండలానికి చెందిన దివ్యాంగ చిన్నారులు రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించడంలో ఆయన కీలకంగా కృషి చేశారు.అలాగే పారా ఒలింపిక్స్‌లోనూ రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించడంతో కాజులూరు మండలానికి ప్రత్యేక విద్య,దివ్యాంగ క్రీడల్లో మంచి గుర్తింపు లభించింది.
ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌లోనూ ప్రతిభకు ప్రోత్సాహం
దివ్యాంగ చిన్నారులను కేవలం విద్యకే పరిమితం చేయకుండా సాహస క్రీడలు, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలోనూ జయప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. 2026లో ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు కాజులూరు మండలానికి చెందిన దివ్యాంగ బాలిక పితాని రూపా సాయి శ్రీ చేరుకోవడంలో ఆయన అందించిన శిక్షణ, ప్రోత్సాహం విశేషంగా నిలిచింది. సుమారు 5,364 మీటర్ల ఎత్తుకు చేరుకున్న రూపా సాయి శ్రీ సాహస యాత్ర ద్వారా కాజులూరు మండలంతో పాటు కాకినాడ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పలువురు పేర్కొన్నారు.దివ్యాంగ చిన్నారులకు ప్రత్యేక కోచ్‌గా జయప్రకాశ్ రెడ్డి అందిస్తున్న సేవలు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ క్రీడా రంగంలో ప్రతిభను వెలికితీస్తున్న తీరుకు గుర్తింపుగానే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించిందని తెలిపారు.ఈ అవార్డు లభించడం పట్ల కాజులూరు మండల ఎంఈఓ--1 డేవిడ్, ఎంఈఓ--2 జాన్, ఉపాధ్యాయుల బృందం, దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జయప్రకాశ్ రెడ్డి భవిష్యత్తులోనూ మరింత మంది దివ్యాంగ చిన్నారులను ప్రోత్సహించి వారి ప్రతిభకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో హెడ్ కానిస్టేబుల్ రమణకు రెండు స్వర్ణ పతకాలు

**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** రాజధాని మంగళగిరి ప్రాంతంలో ఈనెల 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీల్లో కాకినాడ 3 టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎంవీ రమణ (హెచ్‌సీ 2622) రెండు స్వర్ణ పతకాలు సాధించారు. పురుషుల షటిల్ బ్యాడ్మింటన్ 50 ప్లస్, 55 ప్లస్ డబుల్స్ విభాగాల్లో ఆయన ఈ ఘనత సాధించారు.ఈ పోటీల్లో మచిలీపట్నం పోలీస్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ రామ్మోహన్ (1224)తో కలిసి రమణ పోటీపడ్డారు. రెండు బంగారు పతకాలు సాధించడం పట్ల రమణ ఆనందం వ్యక్తం చేశారు.తన విజయానికి సహకరించిన కాకినాడ జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తాను పడిన కష్టానికి ఈ పతకాల రూపంలో ఫలితం దక్కిందని పేర్కొన్నారు.




# కోనసీమ సర్వతోముఖాభివృద్ధి కి రైలు రాక ఎంతో దోహదపడుతుంది..






కోనసీమ జేఏసి కార్యవర్గం

**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 5:** ఉపాధ్యాయధినోత్సవం సందర్భంగా కోనసీమ జేఏసి కార్యవర్గం పి .గన్నవరం నియోజకవర్గంలో గల పలు జూనియర్, డిగ్రీ కళాశాలలు మరియు విద్యాసంస్థలను సందర్శించి ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు శు భాకాంక్షలు తెలియచేసింది. కోటిపల్లి - నర్సాపురం రైల్వేలైన్ సాధన కొరకు జేఏసి చేస్తున్న పోరాటానికి మద్దతునివ్వాలని కోరింది. విద్యార్థులతో మమేకం అయ్యింది. సామాజిక స్పృహ తో మెలగాలని విద్యార్థులకు పిలుపునిచ్చింది. కోనసీమ ప్రాంతానికి రైలు సౌకర్యం లేకపోవడం వలన అభివృద్ధి లేకండా పోయిందని ముఖ్యంగా విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని పేర్కొంది. కోనసీమ విద్యా, వైద్య , సాంస్కృతిక, వ్యాపార, పర్యాటక ,ఆర్థిక పరంగా అభివృద్ధి చెందాలంటే రైలు సౌకర్యం ఉండాలని విపులీకరించింది. కోనసీమ అభివృద్ధి రైలు రాకతో ముడి పడివుంది అనే విషయాన్ని స్పష్టం చేసింది. కన్వీనర్ బండారు రామమోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమాల్లో జేఏసి సభ్యులు భాగవతుల మూర్తి, డా.మధుర నరసింహ మూర్తి, రంకిరెడ్డి శ్రీనివాస్, మడికి శ్రీరాములు, ఆయా కళాశాలలు ప్రిన్సిపల్స్ నాయుడు, ప్రసాద్, శర్మ, అధ్యాపక, ఆధ్యకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు




**జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో నిర్ణయం**

**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** అర్హులైన జర్నలిస్టులకు నిబంధనల మేరకు అక్రిడిటేషన్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.స్థానిక కలెక్టరేట్‌లో శనివారం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మూడో దఫా సమావేశం కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తగిన సూచనలు, సలహాలు జారీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన జర్నలిస్టులకు నియమ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని తెలిపారు. అక్రిడిటేషన్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇంకా అర్హులైన జర్నలిస్టులు ఉంటే తదుపరి సమావేశాల్లో వారి దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి. తిప్పేనాయక్, ఐఅండ్‌పీఆర్ డీడీ, కమిటీ కన్వీనర్ బి. పద్మజ, నగరపాలక సంస్థ కమిషనర్/గృహ నిర్మాణ సంస్థ పీడీ ఎన్.వి. సత్యనారాయణ, జిల్లా ప్రధాన రవాణా అధికారి కె. రమేష్, కమిటీ సభ్యులు నవీన్, శోభన్‌బాబు, కామేశ్వరరావు, లక్ష్మణ్ త్రిమూర్తులు, శ్రీనివాసరావు పల్లంరాజు, సాయినాథ్, దురానీ, శివనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి





## స్థానిక ముడిసరుకు, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై దృష్టి సారించాలి

**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5**: ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారై స్వయం సమృద్ధి సాధించడంతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం కాకినాడ అంబేద్కర్ భవన్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో 'ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త' అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్‌కు ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా లభించే ముడిసరుకుతో పరిశ్రమలు స్థాపించేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలని సూచించారు. తప్పనిసరిగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్పత్తుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి దేశ, విదేశీ మార్కెట్లకు అనుగుణంగా తయారు చేయాలని సూచించారు.కాకినాడ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా రంగాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఔత్సాహికులు ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాల ద్వారా 40 శాతం వరకు రాయితీలు లభించే అవకాశం ఉందని తెలిపారు.పరిశ్రమ స్థాపనకు ముడిసరుకు, ఉత్పత్తి వ్యయం, మార్కెటింగ్ సదుపాయాలను ముందుగానే అధ్యయనం చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. తమ ఆలోచనలకు కార్యరూపం ఇచ్చి స్వయం ఉపాధితో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని కోరారు.

ఎంఎస్ఎంఈ నిపుణులు, నాలెడ్జ్ పార్ట్‌నర్లు అందించే సాంకేతిక పరిజ్ఞానం, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ-మార్కెటింగ్, ఆన్‌లైన్ వ్యాపారంపై వర్క్‌షాప్‌లో ప్రత్యేక సెషన్లు నిర్వహించి అవగాహన కల్పించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మెటా వంటి ఈ-కామర్స్ వేదికల ద్వారా ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలపై ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సహాయ సంచాలకులు కళింగ వర్ధన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సీహెచ్ గణపతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ జి. శ్రీనివాసరావు, పీడీ శైలజ, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు శ్రీధర్, పద్మజ, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మెటా ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# విద్యారంగ పునరుద్ధరణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





- ప్రభుత్వ బడుల పూర్వవైభవమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలి
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. విద్యారంగ పునరుద్ధరణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, కాకినాడ జిల్లా విద్యారంగంలో అన్ని విభాగాల్లో ముందంజలో నిలిచేలా కృషి చేయాలని సూచించారు.శనివారం కాకినాడ జేఎన్టీయూ అలుమ్ని ఆడిటోరియంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేఎన్టీయూ వీసీ ఆచార్య సిఎస్ఆర్కే ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ తదితరులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ కేవలం పాఠ్యాంశాలను పూర్తి చేయడమే కాకుండా విద్యార్థులు వాటిని పూర్తిగా అర్థం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరేలా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో 28 జిల్లాల్లో కాకినాడ జిల్లా 14వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. సమాజంలోని ప్రతి విద్యార్థినీ తమ బిడ్డగా భావించి మార్గదర్శనం చేయాలని కోరారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పాఠశాల సంస్కరణలు, వంద రోజుల ప్రణాళిక, యాప్ ద్వారా పర్యవేక్షణ, నాడు-నేడు, మధ్యాహ్న భోజనం, పాఠశాల కిట్స్ వంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు.జేఎన్టీయూ వీసీ ఆచార్య సిఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ యువత ఎదుగుదలకు, దేశ పురోగతికి నాణ్యమైన విద్య, బలమైన నైపుణ్యాలు అవసరమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మానవీయ విలువలు, నైతికత, ఇతరులను గౌరవించే తత్వాన్ని నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం డిగ్రీ హోల్డర్లుగా కాకుండా నైపుణ్యాలు కలిగిన బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమన్నారు.ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభలు మాట్లాడుతూ భవిష్యత్ తరాల పునాదులను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు.డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 84 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించడం అభినంద నీయమన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ మాట్లాడుతూ తన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, ప్రేరణే తాను సివిల్ సర్వీసెస్‌లోకి రావడానికి కారణమని తెలిపారు.డీఈవో పి.రమేష్ మాట్లాడుతూ జిల్లాలో గత పదో తరగతి పరీక్షల్లో 86 శాతం ఉత్తీర్ణత సాధించామని, వచ్చే ఏడాది 100 శాతం ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఫిన్లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు పి.ప్రవీణ్ కుమార్, పి.రవి శంకర్లను ఈ సందర్భంగా కలెక్టర్, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీడీ వీవీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్,డిప్యూటీ డీఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రేషన్ షాపులో జేసీ అపూర్వ భరత్ ఆకస్మిక తనిఖీ





సరుకుల నాణ్యత, తూకంపై వినియోగదారుల నుంచి నేరుగా వివరాల సేకరణ

**కాకినాడ రూరల్, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** పేద ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన రేషన్ సరుకులను సకాలంలో అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు.శనివారం సాయంత్రం కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలోని బచ్చు కేదర్‌నాథ్ రేషన్ షాపును జేసీ పౌరసరఫరాల అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణంలోని బియ్యం నిల్వలు, ఇతర సరుకుల స్టాక్, రికార్డులను పరిశీలించారు. పంపిణీ చేస్తున్న సరుకుల నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ఎలాంటి లోపాలకు తావులేకుండా రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు.రేషన్ సరుకుల కోసం వచ్చిన వినియోగదారులతో జేసీ నేరుగా మాట్లాడి సరుకుల నాణ్యత, తూకంలో తేడాలు, సకాలంలో పంపిణీ, డీలర్ వ్యవహారశైలి తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను నమోదు చేసుకుని అధికారులకు తగిన సూచనలు చేశారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను తప్పనిసరిగా పంపిణీ చేయాలని జేసీ స్పష్టం చేశారు. పేదలకు నాణ్యమైన సరుకులు సకాలంలో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంపిణీలో అలసత్వం లేదా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ పంపిణీలో పూర్తి పారదర్శకత పాటించాలని డీలర్‌ను ఆదేశించారు.తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రసన్న లక్ష్మీదేవి, కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్. పోతురాజు, సీఎస్డీటీ వీరాస్వామి, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

37 యూనిట్ల రక్తం సేకరణ





**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** తలసేమియా బాధిత చిన్నారులకు అండగా నిలిచేందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టరేట్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని 37 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.

జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి డా. డి. తిప్పేనాయక్ శిబిరాన్ని పర్యవేక్షించారు. సీపీవో పి. త్రినాథ్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వి. జితేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు రక్తాన్ని అందించడమే శిబిరం ప్రధాన ఉద్దేశమన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని రెడ్‌క్రాస్ కార్యదర్శి కె. శివకుమార్‌ను కోరారు.అనంతరం రక్తదాతలకు డీఆర్వో డా.డి. తిప్పేనాయక్,రెడ్‌క్రాస్ కార్యదర్శి కె. శివకుమార్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో వెంకటలక్ష్మి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.ఎస్. చలమయ్య,రెడ్‌క్రాస్ సిబ్బంది, కలెక్టరేట్ ఉద్యోగులు,సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేము సైతం ద్వారా 24 మంది విద్యార్థులకు రూ.2.60 లక్షల ప్రోత్సాహక చెక్కులు




**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు మేము సైతం సేవా సంఘం ఆధ్వర్యంలో 24 మంది విద్యార్థులకు రూ.2.60 లక్షల విలువైన ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. జగన్నాథపురం ఘాటీ సెంటర్‌లోని జీఎంసీ బాలయోగి పాఠశాలలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.10వ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన 24 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున చెక్కులు అందజేశారు. అలాగే పాఠశాలకు ఒక కంప్యూటర్‌ను బహూకరించారు. కార్యక్రమానికి సహకరించిన దాతలను మేము సైతం అధ్యక్షుడు దుగ్గన నాగరాజు (బాబ్జి) శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ కుల, మత భేదాలు లేకుండా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విద్యా సహాయం అందిస్తున్నామని తెలిపారు.విద్య, వైద్య రంగాల్లో సేవలు అందించాలనే లక్ష్యంతో మేము సైతం సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సహాయపడేందుకు ఇద్దరు పీఆర్వోలను ఏర్పాటు చేశామని, వారి సేవలను రోగులు వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కొండమూరి గంగాధర్,ఎల్.టిక్కూ,ప్రెసింగి ఆదినారాయణ, ఆకుల వెంకట రమణ, పెద్దాడ సుబ్బారాయుడు, బొబ్బిలి గోవిందు, సబ్బతి ఫణీశ్వరరావు, దోకుబుర్ర భద్రం, జ్యోతుల రాంబాబు, యెనిమిరెడ్డి మాలకొండయ్య, దేగల రమేష్, గుత్తుల రమణ,డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, నందికోళ్ల అంజిబాబు,పేపకాయల రామకృష్ణ, చిలుకూరి రామ్‌కుమార్,షేక్ ఇస్మాయిల్,అనిశెట్టి రామకృష్ణ, బడే వెంకట కృష్ణ,పంపన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొంతమూరులో చైతన్య గ్యాస్ పైప్ లైన్ ప్రారంభం



రాజమహేంద్రవరం, : గృహ వినియోగ గ్యాస్ ఆధారిత సేవలు అందించడానికి శ్రీ చైతన్య గ్యాస్ పైప్ లైన్స్ శనివారం ప్రారంభమైంది. రూరల్ మండలం కొంతమూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు జక్కంపూడి గణేష్ ప్రారంభించారు. గ్యాస్ పైప్ లైన్స్ అధినేత, ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు శివ నాయుడు మాట్లాడుతూ,లో లెవెల్, హై లెవెల్ ప్రజర్స్ లో గ్యాస్ పైప్ లైన్స్ ఫిల్లింగ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల భారతి, వరద నాగేశ్వరరావు,సందీప్, వడ్లమూడి సుబ్రహ్మణ్యం, శ్రీ చైతన్య నూకరాజు పామర్తి బాబురావు , కోమలి నూకరాజు పాల్గొన్నారు

## సెయింట్ లూక్స్ స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవం



**తాళ్లపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**
డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రక్కిలంకలోని సెయింట్ లూక్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డా.సర్వేపల్లి చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేస్తూ, కేక్ కట్ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల అధ్యాపక బృందం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మాదిరి అలీషా రాణి

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఘన సన్మానం**



**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలంలోని ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మాదిరి అలీషా రాణి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డుకు ఎంపికై, అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజవొమ్మంగి మండల ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో రాజవొమ్మంగి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 కారం సత్యనారాయణ దొర, మండల విద్యాశాఖ అధికారి-2 టీ. సూరయ్య రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు గోము వెంకటలక్ష్మి తదితరులు పాల్గొని అలీషా రాణిని అభినందించారు.ఈ సందర్భంగా అలీషా రాణి మాట్లాడుతూ.. మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా లభించిన ఈ అవార్డు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సమాఖ్య నాయకులు పాల్గొన్నారు

## కరిబండి విద్యా సంస్థలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**తాళ్లపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నిరంతరం గురువు తపిస్తాడని, భవిష్యత్తుకు బాటలు వేసే గురువు స్థానంలో ఉన్నవారిని ఎప్పుడు గౌరవించాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.మురళి పేర్కొన్నారు. మండలంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.?తాళ్లపూడిలోని కరిబండి విద్యా సంస్థల ఆధ్వర్యంలోని ఎస్కేజటీఆర్ అండ్ ఎస్ఎస్కే జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎస్కేవీఎస్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ?ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాధ స్వామి, ప్రిన్సిపాల్ పి.మురళి, వైస్ ప్రిన్సిపాల్ డి.మాధవరావు, అధ్యాపకులు పాపారావు, ఎం.సత్యనారాయణ, రవీంద్ర, సత్య, రాజువర్ధన్, అమరేంద్ర, గీత, శ్రావంతి, రాధ లక్ష్మి, పద్మ కుమారి, దుర్గ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్ విజయ్ కుమార్ రాజు పుట్టినరోజు వేడుకలు...



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 05**అంతర్జాతీయ లయన్స్ క్లబ్ మూడవ ఉప అధ్యక్షులు.. లయన్ విజయ్ కుమార్ రాజు జన్మదిన వేడుకలు డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ముఖ్య అతిధిగా రీజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు విచ్చేసి మాట్లాడుతూ.. 210 దేశాలలో సేవలు అందిస్తున్న ప్రపంచం లో అతిపెద్ద ఆర్గనైజేషన్ ఐన లయన్స్ ఇంటర్నె షనల్ కు తెలుగు వ్యక్తి ఆంధ్రప్రదేశ్ కి చెందిన పశ్చిమ గోదావరి జిల్లా వ్యక్తి స్ఫూర్తి దాయకులు లయన్ విజయ్ కుమార్ రాజు పుట్టినరోజు పురస్కరించుకొని జిల్లా 316జి గవర్నర్ లయన్ డాక్టర్ దశక సుబ్బారావు మరియు టీమ్ పిలుపు మేరకు అనేక క్లబ్స్ సేవలు అందించడం స్ఫూర్తి దాయకమని గరల్స్ హైస్కూలు లో పర్యావరణ పరిరక్షణ.కై మొక్కలు నాటడం జరిగింది అని అలానే భావిత దివ్యాంగుల పాఠశాల లో ను విద్యార్థుల కు పేరిచర్ల ఫౌండేషన్ సౌజన్యం తో పౌష్టిక ఆహారం. స్టేషనరి అందించారు.. అంగన్వాడీ టీచర్ కు టీచర్స్ డే సందర్భంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం అధ్యక్షులు లయన్ చెన్నరెడ్డి సతీష్ లయన్ ఇంద్ర వాణి లు ఆధ్వర్యంలో నిర్వ హించారు ఈ కార్యక్రమంలో లయన్ మృత్యుంజయ కుమార్ ఆంజనేయ స్వామి.. రామకృష్ణ. వీరభద్ర రాజు సాయి సత్య నారాయణ రాజు తదితరులుపాల్గొన్నారు

# గోపాలపురం దళిత ఎమ్మెల్యేకు జక్కంపూడి క్షమాపణ చెప్పాలి

**మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర బీసీ నాయకుడు బర్ల డిమాండ్**



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, సెప్టెంబర్ 5:**
తూర్పుగోదావరి జిల్లాలో దళితులు, బలహీనవర్గాల పట్ల వైసిపి నాయకులు జక్కంపూడి రాజా కుటుంబం దాడులు, దౌర్జన్యాలతో శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు, బర్ల బాబురావు విమర్శించారు.
స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో బర్ల మాట్లాడుతూ, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం దళిత ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును వైసిపి నాయకుడు జక్కంపూడి అసభ్యకరంగా దూషించడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాజకీయాల్లో విమర్శలు రాజకీయంగా ఉండాలని వ్యక్తిగత దూషణకు దిగడం జక్కంపూడి కుటుంబానికి అహంకారపూరితంగా మారిందన్నారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేను బహిరంగంగా దూషించడంపై జక్కంపూడి రాజా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాళ్ళు కడిగి విగ్రహం కాళ్లు కడిగి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం లో దళితులు, బలహీన వర్గాలపై చేసిన జక్కంపూడి రాజా కుటుంబం చేసిన దాడులు మర్చిపోయిందనిన్నారు. ఇటీవల పెట్రోలు సీసాలతో తనపై హత్య యత్నానికి జక్కంపూడి కుటుంబం పాల్పడిన సంఘటన గుర్తు చేశారు. వైసీపీ పార్టీలో అరాచకంగా తయారైన జక్కంపూడి రాజా కుటుంబాన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి పార్టీ అధినేత జగన్ బీసీలు, దళితులు నా దేవుళ్ళు ప్రచారం చేసుకుంటారని,
క్రింది స్థాయి ఎమ్మెల్యేలు, నాయకులు బడుగు బలహీన వర్గాల పై హ త్యాకాండలకు తెగబడుతుంటారన్నారు. జక్కంపూడి కుటుంబం ను జగన్ దూరం పెడుతున్నారని ఆ డిప్రెషన్లో దళితులు బీసీలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, జగన్ బొమ్మ తో సహా నీలం రంగులు, పార్టీ రంగులు ఎవరి తాతల సొమ్ముతో వేసుకున్నారన్నది ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. సమావేశంలో ఈ సమావేశంలో ఈ సమావేశంలో బీసీ నాయకులు పితాని కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై కలెక్టర్‌తో టీటీడీ అర్చకుల చర్చ

**భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై చర్చ**
**ఆలయ అభివృద్ధికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కె. దినేష్ కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** పోలవరం జిల్లాలో ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యం కలిగిన టీటీడీ గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌తో ఆలయ అర్చకులు చర్చించారు.శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌ను టీటీడీ గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ అర్చకులు దీవి పార్థు స్వామి, గోవర్ధనం మణికంఠ స్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్ అంచూరి శిరీష మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రస్తుత పరిస్థితి, ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన సౌకర్యాలు తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు మరింత ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.అలాగే ఆలయ పరిసరాల అభివృద్ధి, అవసరమైన మౌలిక సదుపాయాల మెరుగుదల, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా కలెక్టర్‌తో వివరంగా చర్చించారు. ఆలయానికి ఉన్న ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరాన్ని అర్చకులు కలెక్టర్‌కు వివరించారు.టీటీడీ గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు.అనంతరం ఆలయ అర్చకులు శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీర్వచనాన్ని కలెక్టర్‌కు అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు.

# నెల్లిపూడి పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘన కార్యక్రమం**
**ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రైజ్‌మనీ ప్రకటించిన సీఆర్ఎల్‌టీ ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగ సతీష్ గౌడ్**





**గంగవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగవరం మండలం నెల్లిపూడి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో శుక్రవారం సరస్వతి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీఆర్ఎల్‌టీ ఫౌండేషన్ చైర్మన్, టిడిపి నాయకుడు బుడ్డిగ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులతో పాటు మండల విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో నర్సింగరావు, గ్రామ పెద్దలను సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా బుడ్డిగ సతీష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, పోటీ తత్వం, ఉన్నత లక్ష్యాల సాధనపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో వివిధ స్థాయిల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రైజ్‌మనీ అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తగిన ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు.విద్యాభివృద్ధి ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు.కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలకు భోజన వసతి కల్పించారు.నెల్లిపూడి గ్రామంలో జన్మించి, గ్రామంలోని పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రోత్సాహం కోసం బుడ్డిగ సతీష్ గౌడ్ చేపడుతున్న సేవలను ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ప్రశంసించారు. తమ గ్రామంలో జన్మించిన వ్యక్తి విద్యాభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో నర్సింగరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గురువులే వెలుగు దీపాలు - జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురికి అరుదైన గౌరవం



**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 5:**-ఒక ఉపాధ్యాయుడు బాగుంటే ఒక తరగతి బాగుంటుంది, కానీ ఒక మండలంలో నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులు ఉంటే ఆ మండల భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు 2026 లో గోకవరం మండలం ఈ ఘనతను సాధించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలం నుండి ఏకంగా నలుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు.విద్యార్థుల్లో నైతిక విలువలు, సంస్కారం నింపడంలో ఒలేటి వెంకట రమణ శర్మ దిట్ట
పాఠశాలను దేవాలయంగా భావించి తన సేవలను అందిస్తున్నారుఅటువంటి ఉపాధ్యాయుడు గోకవరం నుండి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. సైన్స్ అంటే భయం అనే భావనను పోగొట్టి ప్రయోగాలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచిన ఉపాధ్యాయుడు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఆయన పాత్ర వహించారు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని అటువంటి ఉపాధ్యాయుడు కృష్ణునిపాలెం జడ్పీ హైస్కూల్లో సూది కొండ కన్నారావును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికవ్వడం గర్వకారణం.
తన మంచి వాక్చాతుర్యం తనకున్న పరిచయాలు దృష్టిలో పెట్టుకుని ఒక ఉపాధ్యాయుడిగా సామాజిక వేత్తగా ఎన్నో ఆదర్శ భావాలు కలిగి పనిచేస్తున్న రంప ఎర్రం పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు పెదిరెడ్ల రాజు తన పుట్టిన గ్రామ మైన రంప ఎర్రంపాలెం లాంటి మారుమూల గ్రామంలో పిల్లలకు చరిత్రను కథలుగా చెప్పి, మ్యాప్ పాయింటింగ్ లో జిల్లా స్థాయిలో విద్యార్థులను నిలబెట్టిన ఘనత ఆయనది. అంతేకాదండోయ్ పాఠశాలను అభివృద్ధి పథంలో నిలపడం విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు సమకూర్చడంలోనూ తనకు తానే సాటి అంటూ సమన్వయ పరుచుకుంటూ నడిపిస్తున్న ఉపాధ్యాయుడు పెదిరెడ్ల రాజు ని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు వరించింది.వెదురుపాక (ఆంగ్లం)ఎన్ సత్యవతి గ్రామీణ విద్యార్థులకు ఆంగ్లం అంటే గ్రహం కాదు, అది ఒక భాష మాత్రమే అని తేలికగా నేర్పించి, స్పోకెన్ ఇంగ్లీష్ లో వారిని దిట్టలుగా తయారు చేస్తున్న ఉపాధ్యాయురాలు. సత్యవతిని ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో చేర్చారు వీరందరినీ కూడా తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఆనం కళావేదిక లో అంగరంగ వైభవంగా సత్కారం చేసారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకకు రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక ఉ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ముఖ్య అతిథిగా విచ్చేసి అవార్డులు అందజేశారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఐ ఏ ఎస్, రాజమహేంద్రవరం టౌన్ సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు. గోకవరం మండల విద్యాశాఖాధికారిణి బి . గౌరమ్మ మాట్లాడుతూ "వీరి కృషి మిగతా ఉపాధ్యాయులకు స్ఫూర్తి. గోకవరం మండలాన్ని నెం.1 మండలంగా నిలపడానికి కృషి చేస్తాం అని తెలిపారు.

## తాడేపల్లిగూడెం క్రైండ్నెస్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 05.**తాడేపల్లిగూడెం క్రైండ్నెస్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రైండ్నెస్ కార్యాలయంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ టి. సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ గట్టిం మాణిక్యాలరావు హాజరయ్యారు. రీజియన్ చైర్‌పర్సన్ లయన్ పెరిచర్ల మురళీకృష్ణంరాజు, లయన్ సుంకర శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.వి. రామారావు , బి.జె. అప్పారావు తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణను అందించడంలో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.
కార్యక్రమంలో యూత్ ఎక్స్ఛేంజ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ గట్టిం ప్రవీణ్ కృష్ణ, కార్యదర్శి కాకర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్న జీయర్ స్వామి 70వ పుట్టినరోజు వేడుకలు

**ఉప్పలపాడులో భక్తిశ్రద్ధలతో కలశం ఊరేగింపు**




**గండేపల్లి, పవర్, సెప్టెంబర్ 05** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ పుట్టినరోజు వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారి 70వ తిరు నక్షత్రం సందర్భంగా నిర్వహిస్తున్న 'శ్రీరామ హృదయం' కార్యక్రమంలో భాగంగా స్వామివారు పంపిన పవిత్ర కలశాన్ని గ్రామ పురవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో కలశంలో బియ్యం సమర్పించి, కలశాన్ని తాకి దర్శనం చేసుకున్నారు. స్వామివారి ఆశీస్సులు అందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కన్వీనర్ మానేపల్లి బంగార్రాజు, సిరిదెల్ల వీరన్న గురువు, గ్రంధి నాగబాబు, కాపుగంటి బాబులు, వరదా శ్రీనివాస్, విజయలక్ష్మి, కాపుగంటి మురళి, బత్తుల నానాజీ, కొత్త సుబ్రహ్మణ్యం, చిన్నారి, నాగబాబు, గుల్లపూడి సాయి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా దర్బార్లో 37 అర్జీలు

**సమస్యల పరిష్కారానికి మంత్రి సుభాష్ భరోసా**



**రామచంద్రపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్లో ప్రజల నుంచి 37 అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో మంత్రి స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖల అధికారులకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, జల్లి సత్యనారాయణ, దడాల నాగార్జున, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# 17 నెలలుగా కొనసాగుతున్న విజయ కనకదుర్గ అమ్మవారి అన్నదానం

**500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ.. ఈ నెల అన్నదానానికి గేద్దం శ్రీను విరాళం**





**గండేపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 05** నీలాద్రిరావుపేట (సాగరపేట)లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద గత 17 నెలలుగా ప్రతి నెల మొదటి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అమ్మవారి కృపతో కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతినెలా సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేస్తున్నారు.

ఇందులో భాగంగా సెప్టెంబర్ 4న నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తుడు గేద్దం శ్రీను సంపూర్ణ విరాళాన్ని అందించారు. ఆయన అందించిన సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ భక్తులు, నిర్వాహకులు గేద్దం శ్రీనుకు, ఫీల్డ్ అసిస్టెంట్‌కు, వారి కుటుంబ సభ్యులకు శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

అమ్మవారి కృపతో ప్రతి కుటుంబంలో అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు. ప్రతి నెలా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావుకు రెండు స్వర్ణాలు



**కాకినాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** అమరావతిలో ఈనెల 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో కాకినాడ జిల్లా ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరిరావు విశిష్ట ప్రతిభ కనబరిచారు. గెజిటెడ్ ఆఫీసర్స్ కేటగిరీలో కాకినాడ జిల్లా తరఫున పాల్గొన్న ఆయన లాన్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్‌లో బంగారు పతకాలు, టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, శ్రీహరిరావును తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. గెజిటెడ్ ఆఫీసర్స్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# గండేపల్లి మండలానికి ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**ఉపాధ్యాయుల సేవలను గుర్తించిన ప్రభుత్వం..**
**నీలాద్రిపేట, పి.నాయకంపల్లి పాఠశాలలకు గౌరవం**

**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 05:**
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు గండేపల్లి మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఉపాధ్యాయులుగా అందిస్తున్న విశిష్ట సేవలను ప్రభుత్వం గుర్తించి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు వారిని ఎంపిక చేసింది.

నీలాద్రిపేట ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఎస్.వి. సూర్యకుమారి, పి. నాయకంపల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి.ఎస్.ఎస్.ఆర్. గోపాల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.

సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి మంత్రి చేతుల మీదుగా అవార్డులను అందుకోనున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల ప్రగతికి వారు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

గండేపల్లి మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావడం మండలానికి



గర్వకారణమని పలువురు అభినందించారు.
ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు శ్రీ కె. హెచ్.



నాయక్, శ్రీ కె. వెంకటరెడ్డి అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి

**-జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.**

**కిర్లంపూడి, పెన్ పవర్, సెప్టెంబర్, 05:** శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని జగ్గంపేట నియోజవర్గం జనసేన పార్టీ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. కిర్లంపూడి మండలం జగపతినగరం సోమరాజుపేటలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి జనసేన నాయకులు దాడి చినబుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.




ఈ కార్యక్రమంలో గంధం ప్రభాకర్, చదలవాడ బాబి, జోకా శీను, వరుపుల సాయి, దాడి పెదబుజ్జి, గోళ్ళ బాబి, గంటా రామకృష్ణ, బోండా రమణ , చిక్కాల కల్కి భగవాన్, మాదారపు వీరబాబు, సేనాపతి ఉమామహేశ్వరరావు, కర్రి కృష్ణ, సలగాల చక్రధర్, కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాల జనసేన సైనికులు జనసేన నాయకులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజా సమస్యలపై పోరాటమే కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ ధ్యేయం




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి లాంచనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్యానంద రావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా లో ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పోరాటం చేయడమే కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరోతి శివగణేష్ మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రివర్యులు సి డబ్ల్యూ సి సభ్యులు డాక్టర్ మల్లిపూడి మంగపతి పల్లంరాజు ఆదేశాలు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు నాయకత్వం జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించి ఆ గ్రామాల్లోని ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్ర పర్యటన చేస్తున్న పిసిసి స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ రావును సభ సన్మానించింది. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ మల్లిపూడి శ్రీరామచంద్రమూర్తి, పిసిసి ఉపాధ్యక్షులు మట్ట శివప్రసాద్, డిసిసి స్పోర్ట్స్ డివిజన్ చైర్మన్ కమలాకర్ రావు, కాకినాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు చెక్క నూకరాజు, ప్రత్తిపాడు తుని పెద్దాపురం కాకినాడ రూరల్ నియోజకవర్గం ఉమ్మడి వెంకట్రావు, కేలం శ్రీనివాస్, మలకల సూర్యారావు, పిల్లి చిన్న, పోలిశెట్టి శ్రీనివాస్, మేడిశెట్టి నారయ్య కాపు, పోతులూరు సూర్యప్రకాష్ రావు, పబ్బినేడి కృష్ణ, గండేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నేదురి భాస్కరరావు, జగ్గంపేట బ్లాక్ టు అధ్యక్షులు బొల్లం బాపిరాజు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జాడ చైతన్య కుమార్, జగ్గంపేట నియోజకవర్గం రైతు కాంగ్రెస్ అధ్యక్షులు కోలపర్తి వీర వెంకటరావు, మాసారపు అప్పారావు, గోకవరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏగుపాటి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో విద్య నేర్పించిన గురువులది ప్రథమ స్థానం

**శ్రీ సత్య విద్యానికేతంలో ఘనంగా గురుపూజోత్సవం.**

**ఆలమూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 05:** భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనదని, గౌరవప్రదమైనదని, ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువ ఉంటుందని ఆలమూరు మండలం చెముడు లంక శ్రీ సత్య విద్యానికేతన్ పాఠశాల ముఖ్య సలహాదారుడు జీజే పుత్ర కుమార్ అన్నారు. శ్రీ సత్య విద్యా నికేతన్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉపాధ్యాయులందరినీ విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలతో ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పుత్ర కుమార్ మాట్లాడుతూ వ్యక్తి వ్యక్తిత్వాన్ని రూపొందించేవాడే ఉపాధ్యాయులని, చిన్నారుల భవిష్యత్తును ముందుగా గుర్తించే వారు ఉపాధ్యాయులు మాత్రమేనని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చి దిద్దేందుకు గురువుల ప్రధాన పాత్ర ఉంటుందని అన్నారు. విద్యార్థుల్లో ఉత్తమ భావాలను పెంపొందిస్తున్న గురువులను గౌరవించుకునే సంస్కృతి మన దేశం లోనే ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయులని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహించి వారికి బహుమతులను పాఠశాల యాజమాన్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయకుమార్, ప్రిన్సిపల్ ప్రమోద్, ప్రైమరీ ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రెడ్‌క్రాస్ గోల్డ్ మెడల్ సాధించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు అభినందనలు



**కాకినాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ అవార్డు అందుకున్న కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు శనివారం ఘనంగా సత్కరించి అభినందించారు.

సెప్టెంబర్ 1న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రతిష్ఠాత్మక గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డా.డి. తిప్పేనాయక్, కాకినాడ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తదితరులు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు ఎం. జగన్నాథం, శాస్త్రి, రాజు, దుర్గాప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జగ్గంపేట భాష్యం స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** జగ్గంపేట రావులమ్మ నగర్ లోని గల భాష్యం పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. మన జీవితంలో ఉపాధ్యాయులకు ఉన్నత స్థానం ఇస్తామని, ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిది అన్నారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ఆ జీవితానికి సార్థకతను, సరైన మార్గాన్ని చూపించేది గురువులు అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను, సామర్థ్యాన్ని గుర్తించి వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా చేయడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులు పాఠశాల ఆవరణలో పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే సత్యప్రభ వినతి.

**సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు కోరిన ఎమ్మెల్యే**



**కిర్లంపూడి, ప్రత్తిపాడు, పెన్ పవర్, సెప్టెంబర్, 05:** నియోజకవర్గంలో నెలకొన్న సాగునీరు, తాగునీటి కొరతపై తక్షణ చర్యలు చేపట్టాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను కోరారు. శనివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నెలకొన్న వైద్యుల కొరతను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. గ్రామాల్లో సీసీ డ్రైన్ల నిర్మాణం చేపట్టడంతో పాటు నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ఇతర అంశాలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ను కోరారు.